ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి కృషి

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క

కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే వెంకట్‌రావు

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 17 : ములుగు జిల్లాలోని రాష్ట్ర సరిహద్దు మండలాలైన వాజేడు, వెంకటాపురం(నూగూరు) మండలాల్లోని ఏజెన్సీ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్రపంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలో ఆమె మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావుతో కలిసి పర్యటించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఇటీవల ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రభుత్వ దవాఖానకు చేరుకొని రోగుల ఆరోగ్య పరిస్థితి, దవాఖానలోని సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. చదువు చెప్పిన గురువులతోపాటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. వాజేడు మండలంలోని బొగత జలపాతంతోపాటు కొంగాల జలపాతాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారి మరమ్మతు పనులను రెండు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆమె వెంట కలెక్టర్ టీఎస్ దివాకర, ఓఎస్టీ మహేశ్‌బాబా సాహెబ్ గీతే, ఏఎస్పీ శివఉపాధ్యాయ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ చీడెం మోహన్‌రావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దురిశెట్టి చంద్రకళ, ప్రిన్సిపాల్ కోగిల విజయ్‌కుమార్‌మూర్తి తదితరులు ఉన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు దుర్మార్గపు చర్య

- **బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి**
- **శ్రేణులతో కలిసి నిరసన**

ఏటూరునాగారం : నిరసనలో పాల్గొన్న నాగజ్యోతి, బీఆర్ఎస్ శ్రేణులు

గణపురం : రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటుపై నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 17 : సెక్రటరీయేట్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని బస్టాండు సెంటర్‌లో శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ జడ్పీచైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడారు. సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో రాష్ట్రంతో ఎలాంటి సంబంధం లేని వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం ఏమైనా చేశారా అంటూ ప్రశ్నించారు. ఇది రేవంత్‌రెడ్డి దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. తెలంగాణ అస్తిత్వాన్నిదెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే అక్కడే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం మండలంలోని దొడ్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉపాధ్యాయుడు పాయం ఆదినారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు బండమీది యాదగిరి తల్లి సత్తమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చి సంతాపం వ్యక్తం చేశారు. తాము కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, డైరెక్టర్ మాదిరి రామయ్య, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, మాజీ ఎంపీపీ విజయ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజా పాషా, వెంకట్రాం నర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, యాలం వెంకటలక్ష్మి, దేవేందర్, మండపల్లి చంద్రం, గోస్కుల రాంబాబు, సాగర్, పాలకుర్తి శ్రీనివాస్, నూతి రమేశ్, మాదిరి రాజు, జనార్దన్‌రెడ్డి, సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల బతుకులు ఆగమైనయ్

గణపురం : రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బతుకులను ఆగం చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి అన్నారు. సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విగ్రహ రాజకీయాలు మాని ప్రజల కోసం పని చేయాలని హితవుపలికారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ కుట్రపూరితంగా తెలంగాణ తల్లి, ఉద్యమ చరిత్ర, కేసీఆర్ పేరు లేకుండా చేయాలని చూస్తున్నదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు బైరగాని కుమారస్వామి, జనయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, గండు శ్రీధర్, కడారి ఓదెలు, పల్లెబోయిన సదయ్య, ఎల్లబోయిన భద్రయ్య పాల్గొన్నారు.

గోదావరి నదికి హారతి ఇస్తున్న అర్చక స్వాములు

కాళేశ్వరంలో గోదావరికి హారతి

మహదేవపూర్(కాళేశ్వరం), సెప్టెంబర్ 17 : కాళేశ్వర ముక్తీశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు పనకంటి ఫణీంద్రశర్మ ఆధ్వర్యంలో మంగళవారం వేద పండితులు, అర్చక స్వాములు గోదావరికి హారతి ఇచ్చారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్త, శ్యాంసుందర్, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

19 నుంచి విద్యార్థులకు క్రీడా పోటీలు

మహదేవపూర్, సెప్టెంబర్ 17 : ఈ నెల 19 నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో దేవానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం బండం రాజిరెడ్డి తెలిపారు. అండర్ 14 విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

తగ్గుతున్న గోదావరి వరద

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 17 : మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బరాజ్ వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమంగా తగ్గుతోంది. మంగళవారం ఎగువనుంచి లక్షా 87 వేల 500 క్యూసెక్కుల వరదనీరు వస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బరాజ్ మొత్తం 59 గేట్లను ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు వదులుతున్నారు. బరాజ్ పూర్తిస్థాయి నీటిమట్టం 83మీటర్లు, ప్రస్తుతానికి గోదావరి నీటిమట్టం 75.40 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది.

పురుగు మందుల షాపులో తనిఖీ

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 17 : మండలకేంద్రంలోని షిర్డీ సాయి, అయ్యప్ప ట్రేడర్స్, పెస్టిసైడ్స్ షాపును మండల వ్యవసాయ అధికారి ముంజ మహేశ్ మంగళవారం తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు నిర్ధారణ కోసం మూడు పురుగు మందుల నమూనాలను సేకరించి పరీక్ష కేంద్రానికి పంపించారు. మందుల స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్‌లను ధృవీకరించారు. రైతులు పురుగు మందుల బిల్లులను తప్పక తీసుకోవాలని ఆయన సూచించారు.

వైద్య ఖర్చులకు రూ. 20వేలు అందజేత

వెంకటాపురం(నూగూరు), సెప్టెంబర్ 17 : మండలకేంద్రానికి చెందిన ఎర్రం రాంబాబుకు వైద్యఖర్చుల నిమిత్తం మహాత్మ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చీడెం రవికుమార్ ఆర్థిక సాయం అందజేశారు. గత కొంతకాలంగా రాంబాబు నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని సాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అట్లూరి రఘురామ్, బొల్లె సునీల్, బట్ట రాజేశ్, కొప్పుల వినోద్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్ కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్

కృష్ణకాలనీ, సెప్టెంబర్ 17 : జర్నలిస్టుల హెల్త్ కమిటీ రాష్ట్ర సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామల శ్రీనివాస్‌ను టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విరాహత్ అలీ, రామ్‌నారాయణ నియమించారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో శ్రీనివాస్‌కు నియామకపత్రం అందజేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల హెల్త్ సమస్యలపై సమాచారం అందిస్తూ వారికి సేవలు చేసేలా కమిటీ పనిచేస్తుందని వారు తెలిపారు.

ఎమ్మార్పీకే ఎరువులు విక్రయించాలి

మహదేవపూర్, సెప్టెంబర్ 17 : ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీపాల్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ డీలర్స్‌తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్టాక్ రిజిష్టర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. సీడ్స్, ఫర్టిలైజర్స్ నిబంధనల ప్రకారం షాపులు నిర్వహించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈవో ధర్మేందర్, డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలపై 19న సమావేశం

మహదేవపూర్/ చిట్యాల, సెప్టెంబర్ 17 : ముసాయిదా ఎన్నికల ఓటరు జాబితాలో అభ్యంతరాలపై 19న ఉదయం 11 గంటలకు మండల పరిషత్తుల్లో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 13న అన్ని జీపీ కార్యాలయాల్లో ప్రకటించామన్నారు. అభ్యంతరాలపై ఆయా రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు, లేదా ప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

సీతారాం ఏచూరి సంతాప సభ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 17 : మండలంలోని చిన్నబోయినపల్లిలో సీపీఎం నాయకుడు సీతారాం ఏచూరి సంతాపసభను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దావూద్, యాకూబ్, యాదిరెడ్డి, కృష్ణ, జమాల్, ఖాసీం, మీరా పాల్గొన్నారు.

విమోచన దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట/మహదేవపూర్, సెప్టెంబర్ 17 : మండలంలోని పస్రా గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీని విమోచన దినోత్సవంగా పాటిస్తూ ఆ పార్టీ నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌రావు, జాడి వెంకట్, రవీందర్‌రెడ్డి, విజయలక్ష్మి, సత్యనారాయణ, సాంబశివరెడ్డి తోపాటు పలువురు ఉన్నారు. మహదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకుడు ఎండీ అయూబొద్దీన్, టీయూఎఫ్ నాయకులు అన్కారీ ప్రభాకర్, ఇర్షాద్, జాడి గట్టయ్య, ప్రవీణ్, వామన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి

ములుగురూరల్/మహదేవపూర్, సెప్టెంబర్ 17 : ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం విశ్వకర్మల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో భగవాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్కతుర్తి రాజన్న, సభ్యులు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని శివ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. పూజారులు రమేశ్‌చారి, అభిలాష్‌చారి, శివచారి, విశ్వబ్రాహ్మణులు వెంకటేశ్వర్లుచారి, సతీశ్‌చారి, దేవేందర్‌చారి, దశరథంచారి, బ్రహ్మాచారి, రమేశ్‌చారి, నాగయ్యచారి, వెంకటస్వామిచారి, సుదర్శన్‌చారి పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి'

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇంచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, హెచ్ఎం కే సబితారాణి, ఉపాధ్యాయులు టీ గాయత్రిదేవి, సుమలత పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం

మహాముత్తారం, సెప్టెంబర్ 17 : బోర్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. చిరు ధాన్యాలు, ఆకు కూరలు, పండ్లను తప్పని సరిగా తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ అజంత గర్భిణులకు సూచించారు.

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు

ములుగు రూరల్ : పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కృష్ణకాలనీ : రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ములుగురూరల్/తాడ్వాయి/కృష్ణకాలనీ, సెప్టెంబర్ 17 : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 74వ పుట్టిన రోజు సందర్భంగా బీజేపీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ములుగు ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బలరాం, నాయకులు సురేందర్, రవీంద్రాచారి, కృష్ణాకర్‌రావు, నాగరాజు, కుమార్, హరీశ్, శ్రీహరి ఉన్నారు. తాడ్వాయి మండలకేంద్రంలో మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదును ప్రముఖ్ ద్యాగల సలేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, ఉపాధ్యక్షుడు రాంబాబు, నాయకులు హన్మంతరెడ్డి, ఓమ్రా, సురేందర్, శ్రీనివాస్, రఘు, నవీన్ పాల్గొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పీఎం మోదీ జన్మదిన వేడుకలు బీజేపీ భూపాలపల్లి అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని 100పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, మందుల రఘునాథరెడ్డి, దొంగల రాజేందర్, విప్లవ కుమార్‌రెడ్డి, చెక్క శంకర్, కంచం నరసింహమూర్తి, పొన్నం శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

ఎస్టీయూ సభ్యత్వ నమోదు

వెంకటాపూర్, సెప్టెంబర్ 17 : ఆదర్శపాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అండగా ఉంటుందని జిల్లా అధ్యక్షుడు శిరుప సతీశ్‌కుమార్, కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ అన్నారు. మంగళవారం మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వెంకటాపూర్, ములుగు మండలాల అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్, హమీద్, మహిళా కార్యదర్శి సుధారాణి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు వినతి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 17 : మున్సిపల్ జవాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, చికెన్ సెంటర్ యజమానుల నుంచి తనకు ప్రాణహాని ఉందని, వారి నుంచి తనకు రక్షణ కల్పించాలని చికెన్ సెంటర్ యజమాని పాలడుగుల శ్రీనివాస్ కలెక్టర్ రాహుల్ శర్మకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జవాన్ ప్రశాంత్ అక్రమాలకు పాల్పడుతున్నడని, రూ.1.50 లక్షలకు డమ్మీ బిల్లు ఇచ్చాడని 12న కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా పేపర్‌లో వచ్చిందన్నారు. ఈ విషయంపై జవాన్ ప్రశాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చికెన్ సెంటర్ యజమానులు తనను పిలువగా వెళ్లానన్నారు. జవాన్ ప్రశాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీరామ చికెన్ సెంటర్ యజమాని వేణు తన వద్ద ఉన్న సాక్ష్యాలు, ఫోన్ రికార్డులు ఇవ్వాలని, లేకుంటే చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వారి నుంచి తనకు రక్షణ కల్పించాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు.

గీత కార్మికులకు సేఫ్టీ మోకులపై ట్రైనింగ్

వెంకటాపూర్, సెప్టెంబర్ 17 : మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్‌లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రెండో విడత సేఫ్టీ మోకులపై శిక్షణ ఇచ్చారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఐదుగురు ట్రైనర్స్‌తో 40మంది గీత కార్మికులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ సుధీర్‌కుమార్, ఎస్సై లింగాగౌడ్‌లు హాజరయ్యారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కోటగిరి సురేందర్‌గౌడ్, మంద రాజుగౌడ్, రాజసమ్మయ్యగౌడ్, సత్యంగౌడ్, భిక్షపతిగౌడ్, రవీందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్, విజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

21న వాహన వేలంలో పాల్గొనాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : ములుగు ఐసీడీఎస్ కార్యాలయానికి చెందిన మహేంద్రాజీపును స్క్రాప్ కింద విక్రయించేందుకు ఈ నెల 21న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8639202255 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కొత్తల పండుగకు సెలవు ప్రకటించాలి

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : ఆదివాసీల సంస్కృతి ప్రకారం జరుపుకునే కొత్తల పండుగకు సెలవు ప్రకటించాలని కోరుతూ ఆదివాసీ ఉద్యోగులు మంగళవారం మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో బుధవారం రోజు ఉత్తర కార్తి మొదటిపాదంలో జరుపుకునే కొత్తల పండుగకు ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని ఉద్యోగులకు సెలవు ప్రకటించేందుకు ప్రభుత్వం ద్వారా కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అల్లెం అప్పయ్య, జిల్లా అధ్యక్షుడు మంకిడి రవి, రాష్ట్ర కార్యదర్శి రవికాంత్, కార్తీక్ ఉన్నారు.

నేడు సెలవు ప్రకటించాలి

మంగపేట : ఆదివాసీలు ఏటా సెప్టెంబర్ 18న అత్యంత పవిత్రంగా జరుపుకునే పెద్దల పండగకు సెలవు ప్రకటించాలని ఆదివాసీ సేన డివిజన్ అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, 29 శాఖల కార్యాలయాలకు ప్రతి ఏటా సెలవు ప్రకటించాలన్నారు.

పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని సీపీఎం నాయకులు కొనసాగించాలని పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం ములుగులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం వక్రీకరించి విమోచన దినోత్సవంగా ప్రకటించడాన్ని ఖండించాలని అన్నారు. పాలక ప్రభుత్వాలు పేద బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గఫూర్‌పాషా, నాయకులు ఐలయ్య, దేవేందర్, రూప్‌సింగ్, ఫాతిమా, రవీందర్, భిక్షపతి, సాంబయ్య, రామస్వామి పాల్గొన్నారు.

'ప్రజాపాలన పేరు పెట్టడం సరికాదు'

ములుగులో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : సెప్టెంబర్ 17వ తేదీ వేడుకలను అధికారికంగా నిర్వహించడం ఆహ్వానించదగ్గ విషయం అయినప్పటికీ ప్రజాపాలన పేరు పెట్టడం సరైన విధానం కాదని సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సీపీఐ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. నైజాం నవాబును తరిమికొట్టిన కమ్యూనిస్టుల పోరాటాలను కనుమరుగు చేయడం ఎవరితరం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అమ్జద్‌పాషా, మండల కార్యదర్శి రాజు, నాయకులు నర్సయ్య, ఇంజం కొమురయ్య, సారయ్య, రమేశ్, ఐలయ్య, నట్రాజ్, కుమార్, రాంబాబు, సంపత్, పరమ్‌సింగ్, పైడయ్య, జితేందర్, రవి, రాజు, సమ్మయ్య, మల్లయ్య, కవిత, సమ్మక్క, సారయ్య, లింగయ్య, రమేశ్, భిక్షపతి పాల్గొన్నారు.

అధికారుల సేవలకు ప్రశంసా పత్రాలు

ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులు

మంగపేట, సెప్టెంబర్ 17 : ఇటీవల కురిసిన భారీ వర్షాల సమయంలో గోదావరి తీర ప్రాంత లోతట్టు వాసులను పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి అవసరమైన వసతి, సౌకర్యాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో మండలంలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు అధికారులకు బుధవారం మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర చేతుల మీదుగా జిల్లా కేంద్రంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు స్వీకరించిన వారిలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఎంపీడీవో భద్రు, ఎస్సై టీవీఆర్ సూరి, ఇన్‌చార్జి తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఎంపీవో శ్రీకాంత్, ఏఈ అజయ్ తదితరులున్నారు.

ఐటీడీఏ వద్ద ఆదివాసీల నిరసన

ఐటీడీఏ వద్ద నిరసనలో పాల్గొన్న నాయకులు

ఏటూరునాగారం, సెప్టెంబర్ 17 : ఐటీడీఏలో ఉన్న 29శాఖల్లో ఆదివాసీలకు రిజర్వేషన్ల కోసం చట్టం చేయాలని తుడుందెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన సందర్భంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. లేదంటే ఈనెల 30న ఐటీడీఏ వద్ద ఆందోళనలు చేస్తామన్నారు. స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్, సీఆర్‌టీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అనంతరం ఏటీడీవో దేశీరాంనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ, అనుబంధ సంఘాలు, మహిళా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు పొడెం బాబు, కోరగట్ల లక్ష్మణ్‌రావు, కొర్నిబెల్లి గణేశ్, శ్రీధర్, శ్రీకాంత్, రవి, లక్ష్మణ్, చర్ప రవి, అర్జున్, సాయిబాబా, సంతోష్‌కుమార్‌తోపాటు 50మందికి పైగా పాల్గొన్నారు.

ఎంసీపీఐ నాయకుల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

ములుగురూరల్, సెప్టెంబర్ 17 : తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో ఎంసీపీఐ(యూ) నాయకులు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. నాయకులు జంగిలి సుధాకర్, రాజన్న, మల్లయ్య, సమ్మయ్య, సాంబయ్య, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

CHANGE OF NAME

I, the undersigned **KORE SUBASH** (New Name) Previously called **KORE SUBHASH** (Old Name) R/o H.No. 18-9-94/1, Kareemabad, Warangal Dist.-506002. T.S. India Solemnly Declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

ఘనంగా 'ప్రజాపాలన'

- **ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో వేడుకలు**
- **హాజరైన మంత్రి సీతక్క, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య**

ములుగు, సెప్టెంబర్ 17 (నమస్తే తెలంగాణ)/ భూపాలపల్లి రూరల్/ ములుగు రూరల్/ కృష్ణకాలనీ/ మహదేవపూర్(కాటారం)/ ఏటూరునాగారం : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ములుగు, భూపాలపల్లి కలెక్టరేట్లలో మంత్రి సీతక్క, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసి 76 ఏండ్లు పూర్తి చేసుకొని 77వ వసంతంలోకి సెప్టెంబర్ 17న అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధిని వివరించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరించి పరిశుభ్రతలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు అధికారులతో పరిసరాలు శుభ్రతలో భాగస్వాములు అవుతామని, ఇతరులను భాగస్వాములను చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇటీవల వరదల్లో సేవలు అందించిన ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్‌తోపాటు మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎస్సైలు, విద్యుత్ శాఖ అధికారులను మంత్రి శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. 53 మహిళా సంఘాలకు డీఆర్‌డీఏ నుంచి మంజూరైన రూ.5కోట్ల చెక్కును అందజేశారు. ఐటీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. ఆయా వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు విజయలక్ష్మి, మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ములుగు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శబరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓఎస్డీ మహేష్ బీ గీతే, డీఎస్పీ రాములు, రవీందర్ పాల్గొన్నారు. కాటారంలో సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఎంపీవో ప్రసాద్ పాల్గొన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత కుమారి పతాకావిష్కరణ చేశారు. వేడుకల్లో ఐటీడీఏ ఎస్‌వో రాజ్‌కుమార్, మేనేజర్ శ్రీనివాస్, జీసీసీ మేనేజర్ దేవ్, డిప్యూటీ తహసీల్దార్ అనీల్, డీఏవో శివప్రసాద్ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయం, మంజూర్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు జెండా ఆవిష్కరించారు. అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, డీపీవో వసీం ఫర్హాన హాజరయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య పాల్గొన్నారు. భూపాలపల్లి జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జడ్పీ సీఈవో, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కు అందజేస్తున్న మంత్రి సీతక్క

గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య